సూర్య

www.suryaa.com

రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్

సోమవారం 3 జూన్ 2024

పేజీలు : 14


## జాతీయ జెండాను అవమానపరిచిన శంకర్‌పల్లి వ్యవసాయ అధికారి





శంకర్పల్లి మేజర్ న్యూస్ ( జూన్ 2 ) జాతీయ జెండాను శంకర్పల్లి వ్యవసాయ కార్యాలయంలో చోటుచేసుకుంది. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున వ్యవసాయ కార్యాలయం ముందు వ్యవసాయ అధికారి సురేష్ బాబు జాతీయ జెండాను ఎగరవేసే క్రమంలో దిమ్మెను నిర్మించి జాతీయ జెండాను ఎగరవేయాల్సి ఉండగా, ఒక బకెట్లో రాళ్లు పెట్టి అందులో దిమ్మెను బిగించి జెండాను ఎగరవేశారు. మండల స్థాయి అధికారి జాతీయ జెండాను అవమానపరచడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధి కారులు ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చేస్తున్నారు.

# రాష్ట్ర సాధనలో అమరుల త్యాగం మరువలేనిది

- స్వరాష్ట్రంలో అవతరణ వేడుకలు ఘణంగా నిర్వహించుకుంటున్నాం
- జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుటలో అందరూ భాగస్వాములు కావాలి
- రాష్ట్ర అవతరణ వేడుక ల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- కలెక్టరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్02):తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని,స్వరాష్ట్ర పోరాటములో అమరవీరుల త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మిగతా 3లో



### పదేళ్ల తెలంగాణలో
# దశదిశల వెలుగులు

- జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం
- ముఖ్యఅతిథిగా కలెక్టర్ ప్రసంగం





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 2) : జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిగతా 2లో

### త్యాగధనుల కృషి ఫలితంగానే
# తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 02): దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ కీసరలోని అమర వీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మిగతా 3లో

# పాలమూరు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం

- కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై 111 ఓట్ల తేడాతో నవీన్‌కుమార్ రెడ్డి గెలుపు
- శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు
- అంబరాన్నంటిన బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 02) : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిపై 111 ఓట్ల ఆధిక్యంతో నవీన్‌కుమార్ రెడ్డి గెలుపొందారు. రెండు పార్టీలు గెలుపు కోసం ఎంతో శ్రమించాయి. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తంగా 1439 ఓటర్లు ఉన్నారు. వీరిలో ఇద్దరు మినహా మిగితా 1437 మంది ఓటర్లు అందరూ తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డికి 763 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డికి 652 ఓట్లు రాగా చెల్లని ఓట్లు 21 ఉన్నాయి. అయితే చివరకు బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి రెడ్డి 109 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

– నవీన్‌రెడ్డికి మాజీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు మిగతా 2లో

# మాడ్గుల మండలంలో ఈదురుగాలుల వర్ష బీభత్సం

★ఆర్కపల్లి, నర్సంపల్లి జి.పిల పరిధిలో పలుచోట్ల నేలకొరిగిన విద్యుత్ స్థంభాలు, చెట్లు, ఎగిరిపడ్డ పశువుల షెడ్లు, ఇండ్ల పైకప్పు రేకులు

★భారీ వర్షంతో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునేలా చూస్తాం : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): మాడ్గుల మండలంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు గంటపాటు కురిసిన ఈదురుగాలుల భారీ వర్షానికి జనజీవనం స్థంభించిపోగా పదుల సంఖ్యలో విద్యుత్ స్థంభాలు, చెట్లు నేలకొరిగాయి. అదే విధంగా ఆర్కపల్లి, నర్సంపల్లి గ్రామపంచాయతిల పరిధిలోని వివిధ తాండాలలో పశువుల షెడ్లు, ఇంటి పైకప్పు రేకులు ఈదురు గాలులకు ఎగిరి కిందపడి ధ్వంసమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గుల మండలం సుద్ధపల్లి, ఆశిరెడ్డిపల్లి, ఆర్కపల్లి, పల్లెతాండ, జర్పులతాండ , పల్గుతాండ, చెట్లగుట్టతాండ, జంగవాల్యతాండ తదితర గ్రామాలు, తాండాలలో ఆదివారం మధ్యాహ్నం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసి జనజీవనం స్థంభించిపోయింది. ఈదురుగాలులకు ఆర్కపల్లి గ్రామపంచాయతి శివారులో పదుల సంఖ్యలో విద్యుత్ స్థంభాలు నేలకొరిగి, ట్రాన్స్‌ఫార్మర్లు సైతం ధ్వంసమయ్యాయి. అంతేగాకుండ ఆర్కపల్లి గ్రామానికి చెందిన సురకారపు రమేష్‌గౌడ్ అనే రైతు తన వ్యవసాయపొంలోని వేపచెట్టు కింద ట్రాక్టర్‌ను నిలిపి ఉంచగా ఈదురుగాలుల వర్షానికి భారీ వేపచెట్టు వేర్లతో సహా కూలి ట్రాక్టర్‌పై పడి తీవ్ర నష్టం కలిగింది. అదే విధంగా ఇదే రైతుకు చెందిన పొలంలో మూడు విద్యుత్ స్థంభాలు నేలకొరుగగా యాచారపు వెంకటయ్యగౌడ్‌కు చెందిన వ్యవసాయ పొలంలో 9 విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. అంతేగాకుండా జర్పులతాండ, మక్తతాండ, కూభ్యతాండల మీదుగా అందుగులకు వెళ్ళే రహదారిలో భారీ వృక్షాలు నేలకూలి రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా స్థానిక వ్యవసాయపొలాల్లో చెట్లు, కొమ్మలు విరిగిపడగా నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన నేనావత్ గాంస్యనాయక్ ఇంటి పైకప్పు సిమెంట్ రేకులు ఈదురుగాలులకు ఎగిరి కిందపడడంతో పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదేవిధంగా పల్గుతాండ గ్రామపంచాయతికి చెందిన నేనావత్ దేవునాయక్‌కు చెందిన పశువుల షెడ్డు భారీ ఈదురుగాలులకు రేకులు ధ్వంసమయ్యాయి.గంటకు పైగా కురిసిన భారీ వర్షంతో మామిడితోటలు, వరిపంటలకు నష్టం వివరాలు తెలియాల్సి వుంది. మండల పరిధిలోని సుద్ధపల్లి వాగులో నీట ప్రవాహం పెరిగి వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. కాగా విద్యుత్ స్థంభాలు నేలకొరగడంతో ఆర్కపల్లితో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తండాలకు రాత్రి 8.40గంటల వరకు కూడ విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. ఈ మేరకు భారీ వర్షానికి నష్టపోయిన బాధిత కుటుంబీకులను, రైతులను ఆదుకునేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్







అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. వర్షంతో నేలకొరిగిన విద్యుత్ స్థంభాలను పునరుద్ధరించి ఇబ్బందులు తొలగించేలా అధికారులు ప్రత్యేక చొరవచూపాలని ఆయన కోరారు. అదేవిధంగా భారీ వర్షానికి దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వానికి నివేదించేలా వ్యవసాయశాఖ అధికారులు కృషిచేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.కె.ఆర్ కోరారు.

# పాలమూరు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం



*మొదటిపేజీ తరువాయి...*

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి ఆదివారం నందినగర్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. అదేవిధంగా నవీన్ రెడ్డి దంపతులు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నవీన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

– అంబరాన్నంటిన బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై గెలుపొందడం పట్ల షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు టపాసులు కాల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో నవీన్‌రెడ్డికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు క్రేన్ ద్వారా భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అంతేకాకుండా శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జై బీఆర్ఎస్, జై నవీన్‌రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, రాష్ట్రంలో అభివృద్ది, సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.

## పదేళ్ల తెలంగాణలో

# దశదిశల వెలుగులు



*మొదటిపేజీ తరువాయి...*

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ శశాంకకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందేశాన్ని తన మాటలలో ఇస్తూ... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితోపదేండ్లు నిండాయి. ఈరోజు రాష్ట్ర మంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాభినందనలు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నాను. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా పెద్దలందరికీ.. పేరుపేరునా ప్రణామాలు.. సమైఖ్య రాష్ట్రంలో తెలంగాణ దారుణమైన అణిచివేతకు, దోపిడీకి గురైందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తప్పమన రాతలు మారవనే వాస్తవాన్ని గ్రహించి1969 జనవరి 5 నుండి అలుపెరుగని పోరాటం చేస్తే ఆరు దశాబ్దాలకు పైగా చేసిన పోరాటాలతో, ఎన్నో కీలక ఘట్టాలు.. మరెన్నో మైలురాళ్లు దాటుతూ 2014 జూన్ 2న స్వరాష్ట్రం సాధించుకున్నాం. తెలంగాణ ఉద్యమంతో మన జిల్లాకు విడదీయరాని అనుబంధం ఉన్న విషయం మనకు అందరికి తెలిసిందే. మన జిల్లాకు చెందిన అనేకమంది ఉద్యమకారులు ఆత్మబలిదానాలకు పాల్పడ్డారు. వారి ప్రాణ త్యాగాలు వెల కట్టలేనివి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమర వీరులందరికి ఈ సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాను. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నాము.ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలకే పెద్దపీట వేస్తుంది. పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబుదారిగా ఉండే వాతావరణాన్ని నెలకొల్పుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయంలో భాగంగాజిల్లాలో ఇప్పటి వరకు 5 కోట్ల 63 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సదుపాయాన్ని వినియోగించుకోవడం జరిగింది. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా జిల్లాలో డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 2 వేల 7 వందల 26మంది ఆరోగ్య శ్రీ వైద్య సేవలను అందుకున్నారు. దాదాపు రూ. 90 లక్ష 80 వేల 450 రూపాయల మేరకు వైద్య సేవలకు ఖర్చు చేసింది. అయిష్మాన్ భారత్ పథకం క్రింద (%ూదీనూ%) హెల్త్ కార్డులు 4 లక్షల 29 వేల 722 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన ప్రణాళికను ప్రభుత్వం అమలు చేస్తుంది. జిల్లలో యాసంగి 2023 %-% 2024 పంటకు పెట్టుబడి సహాయంగా ఇప్పటి వరకు 3 లక్షల 25 వేల 216 మంది రైతుల ఖాతాలలోకి 3 వందల 43 కోట్ల 10 లక్షల నిధులను జమచేయడం జరిగింది. పాఠశాలల ప్రారంభానికి ముందే జిల్లా వ్యాప్తంగా బడిబాటకార్యక్రమ నిర్వహణకు జిల్లా యంత్రంగం ప్రణాళికను తయారు చేయడం జరిగింది. బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా విద్యార్థినీ, విద్యార్థుల నమోదు శాతం పెరిగే దిశగా అడుగులు వేస్తుంది. పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలతో చేయిస్తుంది. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూతను అందించే దిశగా విద్యార్థినీ, విద్యార్థుల యూనిఫామ్ లనుకుట్టించే పనులను వారికే అప్పగించడం జరిగింది.జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరములో 10వ తరగతి పరీక్షలకు 50 వేల 948 మంది విద్యార్థులు హాజరవగా, ఇందులో 46 వేల 245 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. జిల్లా మొత్తంలో 1 వెయ్యి 371 మంది విద్యార్థులు 10 %ుూూ% (గ్రేడ్ పాయింట్స్) సాధించడం జరిగింది. ఉత్తీర్ణత శాతం 90.77 నమోదు కావడం జరిగింది. ఇందులో బాలుర ఉత్తీర్ణత శాతం 88.89%, బాలికల ఉత్తీర్ణత శాతం 93.32% గా నమోదైనది..10వ తరగతిలో 36 ప్రభుత్వ పాఠశాలలు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో 10/10 గ్రేడ్ పాయింట్స్ సాధించిన 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు మే 30న ప్రతిభా పురస్కారాలు అందించడం జరిగింది. పాఠశాలలో చక్కటి ప్రణాళికతో, అర్థమయ్యే విధంగా బోధన చేయడం ద్వారా అత్యుత్తమ మార్కుల సాధనకు దోహదపడిన విద్యార్థిని విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అదే విధంగా 2023-24 విద్యా సంవత్సరములో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 71.1% తోజిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో, ద్వీతీయ సంవత్సరం ఫలితాలలో 77.63% తో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిందని తెలుపుట కుసంతోస్తు న్నాను.జిల్లాలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిచేందుకుటాటా టెక్నాలజీస్ కంపెనీ భాగస్వామ్యంతో వర్క్ షాప్లు నెలకొల్పి,అడ్వాన్స్ స్కిల్ సెంటర్ ను షాద్ నగర్ లో ప్రారంభించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం నుంచి అందుకు అవసరమైన కొత్త కోర్సులను ఆరంభిస్తోంది.జిల్లాలో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం ద్వారా గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లలోని సాంప్రదాయ వృత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించడం జరిగింది. జిల్లా లో ఇప్పటి వరకు 150 మంది వివిధ చేతి వృత్తి దారులను ఈ పథకం క్రింద ఎంపిక చేయడం జరిగింది. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో కేంద్ర ఎన్నికల సంఘం నియమాలను అనుసరిస్తూ ప్రతి నియోజిక వర్గానికి మహిళ సిబ్బంది విధులు నిర్వహిస్తూ మోడల్ పోలింగ్ స్టేషన్లు 5 చొప్పున నిర్వహించడం జరిగింది. పిడబ్ల్యుడి వారి ద్వారా ప్రతి నియోజికవర్గ సెగ్మెంట్ లో ఒక్కో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. యువతను ఆకర్షించేలా ప్రతి నియోజిక వర్గానికి ఒక్కో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. అదే తరుణంలో నియోజక వర్గ పరిధిలో ఉన్న ప్రతి మండలానికి మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు 5కె రన్, గ్రామీణా ప్రాంతాల్లో ఓటర్ అవగాహణ సదస్సులు నిర్వహించి జరిగింది.

చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 2 వేల 877 పోలింగ్ కేంద్రాలలో 29 లక్షల 38 వేల 370 మంది ఓటర్లు నమోదవ్వగా వారిలో 56.40 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా పార్లమెంట్ నియోజకవర్గంలో నమోదు చేసుకున్న 5 లక్షల ఓటర్లు ఉండగా, 2019 జరిగిన పార్లమెంటు ఎన్నికలతో పోల్చగా ఈ సారి 3 లక్షల 58 వేల ఓటర్లు అధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ఓటింగ్ శాతం 3.21% పెరగడం జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నాను. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు.ఎన్నికలను సజావుగా, శాంతియుతంగా నిర్వహించుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన పోలీస్ అధికారులకు, నోడల్ అధికారులకు, ఏ.ఆర్.ఓలకు, ఏ. ఈ. ఆర్.ఓ.లకు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వీ.వీ.టి, వీ.ఎస్.టి, ఎం.సి.సి టీములకు, బి.ఎల్.ఓలకు, బి.ఎల్. ఓ సూపర్ వైజర్లకు, వివిధ శాఖలకు సంబందించిన సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. అదేవిధంగా జూన్ 4న జరగబోయే పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ను కూడా శాంతియుతంగా, పారదర్శకంగా మీ అందరి సహకారంతో నిర్వహిస్తామని తెలుపుచున్నాను.జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనించడానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాల కృషి చేస్తుంది. జిల్లాను ప్రగతి బాటలో నడిపేందుకు సహకరిస్తున్న జిల్లా న్యాయాధిపతికి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న సైబరాబాద్ రాచకొండ, పోలీసు కమీషనర్లకు, జిల్లా పోలీసు యంత్రాంగానికి, జిల్లా అధికారులకు, సిబ్బందికి పాత్రికేయులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను.

నా తెలంగాణ కోటి రత్నాల వీణా అన్న దాశరధి కృష్ణమాచార్యుల మాటలను గుర్తు చేసుకుంటూ, ప్రజా సంక్షేమం కోసం అంకిత భావంతో, నీతి నిజాయితీ, నిస్వార్థంగా పారదర్శకంగా పని చేస్తూ జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరుతూ, మీ అందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ శశాంక తన సందేశాన్ని ముగించారుసందేశం అనంతరం కె.జి.వి.బి. ఆమన్ గల్ విద్యార్థినిలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను అలరించాయి. ప్రదర్శనలు ముగిసిన అనంతరం చిన్నారులను కలెక్టర్ అభినందిస్తూ మెమొంటోలను అందజేసి సత్కరించారు .తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్ అంతకు ముందు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో అమర వీరుల స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ శశాంక, పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్పూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో రాచకొండ డి.సి.పి అరవింద్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధరలో అమరుల త్యాగం మరువలేనిది



కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

**మొదటిపేజీ తరువాయి...**

ఆదివారం రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముందుగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న అమరవీరుల స్తుపానికి ఆయన ఎస్పీ కోటిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డిలతో కలిసి పుల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....స్వరాష్ట్ర పోరాటంలో అమర వీరుల త్యాగాలు మరువలేవని, ఉద్యమం లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇటీవల జరిగిన లోక సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించుటలో, అధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని స్థాయిల ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తాండూర్ బాలికల ఉన్నత పాటశాల, టి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ బాలికల పాటశాల మోమిన్ పెట్, సరస్వతి నిత్య కళాశాల వికారాబాద్, బాల కేంద్రము , విద్యార్థులు , తెలంగాణా సాంస్కృతికసారథి బృందం కళాకారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్,ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యుడు ఎన్.శుభప్రద్‌పటేల్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిదులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది



ప్రసంగిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయ్యాయని 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న వేళ జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది త్యాగధనుల కృషి ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు అందరూ ముందుకు రావాలన్నారు.తెలంగాణ ప్రజలు కలలుగని దాన్ని పురోగమన దిశగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ పట్టణాలు ,నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధికి ,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ జిల్లా అభివృద్ధికి పున రాంకితులై అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు తమ



జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న దృశ్యం

వంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్‌ని కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా శాంతియుతంగా నిర్వహించేం దుకు, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషిచేసిన జిల్లా యంత్రాంగానికి, ఎన్నికల సిబ్బందికి, పోలీసు అధికారులకు, జిల్లా ప్రజా ప్రతినిధులకు, ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ డిసిపి నిఖిత పంత్, అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య,విజయేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



గౌరవ వందనం చేస్తున్న పోలీస్ అధికారులు



# యువత ఐక్యతకే క్రీడా పోటీలు

● గోధుమకుంటలో ముగిసిన వంగేటి క్రికెట్ టోర్నమెంట్
● ముఖ్య అతిధులుగా హాజరైన జెడ్పి చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్



కీసర,మేజర్ న్యూస్:యువతలో సమైక్యత భావాలను పెంపొందించేందుకు క్రీడా పోటీలను వంగేటి పర్వత్ రెడ్డి నిర్వహిస్తుండటం అభినందణియమని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి పేర్కొన్నారు. గోధుమకుంట మాజీ సర్పంచ్ వంగేటి సత్తి రెడ్డి 12వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన తనయుడు కాంగ్రెస్ యువ నాయకుడు వంగేటి పర్వత్ రెడ్డి క్రికెట్ పోటీలను రెండు రోజుల పాటు నిర్వహించారు. క్రికెట్ ముగింపు కార్యక్రమంలో భాగంగా విజేతలకు, రన్నఫ్ లకు బహుమతులను అందించేందుకు ముఖ్య అతిధులుగా జెడ్పి చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డిలు వాచ్చేశారు. గోధుమకుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని యువత 12 టీములుగా క్రికెట్ పోటీలో పాల్గొన్నగా ఆదివారం ముగింపు పోటీలో విజేతలకు, రన్నాఫ్ లకు క్యాష్ ప్రైజ్ లను టోర్నమెంట్ నిర్వాహకులు వంగేటి పర్వత్ రెడ్డి అందజేశారు. విజేతకి 10వేలు కాగా రన్నాఫ్ కి 5వేల చొప్పున అందిందడంతో పాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లకు మెడల్స్ అందించి అతిధులు అభినందించారు.

యువత సన్మార్గంలో నడవాలి....

యువత దేశానికి వెన్నుముక అని యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమి ఉండదని అలాంటి యువతను ప్రోత్సహించేందుకు వంగేటి పర్వత్ రెడ్డి ఎప్పుడు ముందువరుసలో ఉంటారని జెడ్పి చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో యువతకు ప్రోత్సహించాలనే ఆలోచనతో తన తండ్రిజ్ఞాపకార్థం క్రికెట్ టోర్లమెంట్ ఏర్పాటు చేయ డం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బి.బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గోధుమకుంట నాయకులు మంచాల శ్రీనివాస్, చీర వినోద్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీ ఆపీస్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండా ఆవిష్కరించిన జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి ● అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జూన్02):తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వికారాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పి చైర్ పర్సన్, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,జడ్పిటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం అనంతగిరి పద్మనాభస్వామి ఆలయంలో ఆదివారం సునీతా మహేంధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 02): తాండూరు ప్రభుత్వ కార్యాలయాలలోఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సంగం అనిత రవి గౌడ్, ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ తరసింగ్, ఏటిఓ కార్యాలయంలో జిఎస్టివో శ్రీధర్ రెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయం లో సిడిపిఓ శ్రీలక్ష్మి, విద్య వనరుల కార్యాలయంలో ఎంఈఓ వెంకటయ్య గౌడ్,వ్యవసాయ కార్యాలయం లో రుద్ర మూర్తి, జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరు వీరులను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. అమరవీరులకు జోహార్ జోహార్ అమరవీరులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి, రవీందర్ గౌడ్, ఎంపీడీఓ డిప్యూటీ తాసిల్దార్ విజయేందర్, లలిత,ఆర్ ఐ బాలరాజ్,అశోక్, నరోత్తమ్ రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంక్ బండ్ పై నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో వికారాబాద్ జిల్లా నుంచి డిఆర్‌డిఏ స్టాల్ ఏర్పాటు



డిఆర్‌డిఏ ఆద్వర్యంలో నిర్వహించిన స్టాల్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 02): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం రాత్రి నగరంలోని ట్యాంక్ బండ్ పైన నిర్వహించిన వేడుకల్లో వికారాబాద్ జిల్లా నుంచి డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ లో పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా లబ్ధి పొందిన స్వయం ఉపాధి మహిళలు తయారుచేసిన కంది పప్పు, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్,పొడులు,పచ్చళ్ళు, పాపడ్ లు ప్రదర్శనలో ఉంచి విక్రయాలు జరిపారు. ఈ స్టాల్ ను సిఎస్ శాంతి కుమారి, సి ఆర్ డి,సెర్ప్ సీఈవో అనితా రామచంద్రన్ లు సందర్శించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డిఓ సరోజ,డిపిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజకు ప్రతిపక్షాలకు గౌవరంలేని ఉత్సవాలు



## –బీఆర్ఎస్ యువ నాయకులు రాచమల్ల సురేష్

శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 02) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ ప్రజలకుగాని తెలంగాణ సాధనలో ముఖ్యభూమిక పోషించిన ప్రతిక్ష పార్టీలకు ప్రజా సంఘాలకు సరియైన గౌరవం, ప్రాధాన్యత లేదని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. ఎన్నో ఏళ్ల ఆకాంక్ష, ఎన్నొ పరాటాల, ఎందరో తెలంగాణ బిడ్డల ఆత్మ బలిదానాలతో సాకారమైన తెలంగాణలో అమర వీరులకు వారి కుటుంబాలకు ఎలాంటి స్థానం ఈ కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ ప్రజలకు అంతిమంగా వారి అభ్యున్నతికి ప్రభుత్వాలు పనిచేయాల్సి వుంటుదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన రాష్ట్ర గుర్తులు చిహ్నాలను మార్చినంత మాత్రాన అది పాలన అనుకుంటే పొరపాటే నాడు రాష్టం కొత్తగా ఏర్పడింది అప్పుడు రాష్ట్ర అవసరమైన వాటిని పొందు పర్చినారు. అయుతే వాటిలో ఏమైన మార్పులుంటే అందరి అభిప్రాయంతో మార్చాలి కాని తెలంగాణ గత వైభవ చరిత్ర గుర్తైన కాకతీయ కళాతోరణం, చార్మినార్ లాంటి గుర్తులను తొలగించడం మంచిదని అనుకోను. అవి అలాగే వుంచి అందులో చేర్చాల్సిన అమరవీరుల స్తూపం లాంటివి ఎలా వుంచాలో సూచలను తీసుకుంటే మంచిదని మన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులకు అడుగుతున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ ఉత్సవాల్లో అందరని బాగస్వాములను చేస్తేనే ఒక మంచి సహేతుకమై వాతావరణం తెలంగాణ రాష్టరంలో ఏర్పడుతుదని రాచమల్ల సురేష్ అన్నారు.

# తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ఋణపడి ఉంటాం

**★నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 02): తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను గుర్తించి తెలంగాణ ప్రత్యేక్య రాష్ట్రాన్ని ప్రకటించిన ఏఐసీసీ అధినేత సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు ఋణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రం, సాయిరెడ్డిగూడ, నేదునూరు గ్రామాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సరికొండ మల్లేష్, టీపీసీసీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, కోఆప్షన్ సభ్యులు సులేమాన్, నాయకులు గంగ్ర సుధాకర్‌రెడ్డి, రూప్ చందర్, రమేష్, రామ్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జగన్, శ్రీనునాయక్, వరికుప్పల బాబు, మధన్ పాల్‌రెడ్డి, కత్తుల వెంకటేష్, ఎగిరిశెట్టి నర్సింహా, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, రాములు గౌడ్, పాండురంగారెడ్డి, మొయినుద్దీన్, నేచ్యా నాయక్, శేఖర్, మహేష్, జగన్, యాదగిరి, కుమార్, దేవేందర్‌రెడ్డి, జగదీష్, కొలను విఙ్ణేశ్వర్‌రెడ్డి, యుగేందర్ గౌడ్, శేఖర్‌రెడ్డి, మల్లేష్, వెంకటేష్, బాలు నాయక్, సురేష్, దర్శన్, నాగరాజు, మహేందర్‌రెడ్డి, కృష్ణా, నర్సింహ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 2): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మహేశ్వరం మండలంతోపాటు తుక్కుగూడ మున్సిపాలిటీలోఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యనాయక్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ , ప్రభుత్వం కార్యాలయలలో ఆయా అధికారులు , మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ మధుమోహన్ గ్రామ పంచాయితీ కార్యాలయలలో ప్రత్యేక అధికారులు , ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వివిధ పార్టీ కార్యాలయలలో పార్టీ అధ్యక్షులు జాతీయ జెండాను ఆరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో శైలాజ, మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రాం, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు అధికారులు ప్రజా ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 02)రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినబండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులుతెలంగాణ అవతరణ దినోత్సవ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా ఫార్మయిష్ హోటల్ మరియు ఇంద్ర నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మేయర్ లత ప్రేమ్ గౌడ్ , డిప్యూటీ మేయర్ పులపల్లి రాజేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు దప్పు నవీన్ కుమార్, టీంకు రెడ్డి , గోపాల్ , అస్లం , ఖాజా , రాజీ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ , బి. శ్రీనివాస్ , అంకం శ్రీనివాస్ , సదానంద , వెంకట్ రెడ్డి , హరి కృష్ణ , సుధాకర్ , గణేష్ , పి ఎస్ కుమార్ , కే బాబు రావు గారు, ఫసి , మక్బూల్ , వినయ్ రెడ్డి , గంగని మహేందర్ , జి శేఖర్ , జి రాజు , మన్నె నవీన్ ,అహం మరియుఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినొత్సవం



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 2): తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ఆర్‌కె సర్కిల్‌లో మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి ఆద్వర్యంలో వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం తొలి మలి దశ ఉద్యమకారులైన కౌన్సిలర్ వసంత్‌చౌహన్, ముత్తంగి లక్ష్మయ్య, ఈదుల కంటి మహేష్‌లను సన్మానించారు. అనంతరం వీఆర్4యు ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు ఆద్వర్యంలో మజ్జీగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు వసంత్ చౌహన్, ఆలస్యం నవీన్‌కుమార్, కావ్యశ్రీరాములు, శైలజా వినోద్‌లతో పాటు పార్టీ సినియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన సోనియా

**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో వై అమరేందర్ రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 02):తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ అని అన్నారు కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ కొత్తపేటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఆశించిన విధంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్, జగదీష్ గౌడ్,జగన్ గౌడ్, మాజీ సర్పంచ్ సదానంద గౌడ్, సంతోష్ సింగ్,అలీ యాఫై, మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్, అబూబీన్ అలీ,హలీం, అన్సార్, ఫైజాన్ బామ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు చేసిన వట్టినాగులపల్లి గ్రామస్తులు



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 02)కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీ గెలవాలని ఆదివారం నాడు ఏడుపాలయాల వన దుర్గామాత దేవాలయంలో ప్రతేక పూజలు చేసి బోనాలను సమర్పించిన వట్టినాగులపల్లి గ్రామస్తులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 04 తేదీన వెలువడే పార్లమెంట్ ఫలితాల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వట్టినాగులపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కొరత సృష్టించొద్దు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 2) ఃఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించొద్దని చేవెళ్ల ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్లలోని రైతువేదికలో డీలర్లు, రైతులతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందు అమ్మకాలు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్యాకింగ్ చేయకుండా లూస్ విత్తనాలు విక్రయించొద్దని సూచించారు. అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రయించాలని, రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లయితే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈసమావేశంలో వ్యవసాయాధికారి తులసి, ఏఈవోలు రమేష్,స్వాతిప్రియా పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఉద్యమకారులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 2): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం పరేడ్ మైదానంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ సంబరాల్లో భాగంగా ప్రభుత్వం ఆహ్వానం మేరకు చేవేళ్ల పార్లమెంట్ నియోజలక వర్గ ఉద్యమకారులు ఇమ్మిడి ప్రవీణ్ పటేల్,పోరం అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, శ్రీను మహిపాల్ తదితర ఉద్యమ కారులతో కలసి పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



తహసీల్దార్ కార్యాలయంలో గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్ కుమార్



మున్సిపల్ కార్యాలయం ముందు ఆవిర్భావ దినోత్సవంలో చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కమీషనర్ బలరామ్ నాయక్ తదితరులు



సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్



పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న చైర్మన్ కటకం శివకుమార్ గుప్త



రుద్రారంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న తహసీల్దార్ బీ.విజయ్ కుమార్



సంగాయిపల్లిలో ఆవిర్భావ దినోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు



ఉడిమేశ్వరంలో ఆవిర్భావ దినోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 2):
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కొడంగల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగరవేశారు.

# అమరవీరుల త్యాగ పలితంగా రాష్ట్రం ఏర్పాటైంది

**● పోలీస్ సిబ్బంది తమ వంతు బాధ్యతగా ప్రజా రక్షణే కర్తవ్యంగా పనిచేసి మంచి పేరు తేవాలి ● జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ● ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్పీ కోటిరెడ్డి ● పోలీస్ పథకాలు సాధించిన అధికారులను పథకాలు అందించిన ఎస్పీ కోటిరెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జూన్02)ః అమర వీరుల త్యాగ పలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయం పైన పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముందుగా జిల్లా ప్రజలు - పోలీస్ సిబ్బంది అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని ఆయన కోరారు.తెలంగాణ అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని, ఎంతో మంది గొప్ప, గొప్ప వ్యక్తులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేశారని అన్నారు. అదే విధంగా పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది తమ వంతు బాధ్యతగా ప్రజా రక్షణే కర్తవ్యంగా, ప్రజల సేవయే ధ్యేయంగా పనిచేస్తు తెలంగాణ పోలీసు సేవలను ప్రజలకు అందించి తెలంగాణ పోలీసుకు మరియు జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చేవిధంగా పనిచేయాలని అన్నారు.అనంతరం ఎస్పీ కోటిరెడ్డి పథకాలు సాధించిన పోలీస్ అధికారులకు సన్మానించి, పథకాలు అందించారు. ఈ కార్యక్రమంలో వర్టికల్ డిఎస్పీ జానయ్య,ఏఆర్ డీఎస్పీ వీరేషం,సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ ఆపిస్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి.



పథకాలు సాధించిన పోలీస్ అధికారులతో ఎస్పీ కోటిరెడ్డి.

**▸ తెలంగాణ రాష్ట్ర సేవ పథకం సాధించినవారు....**

1. బి.ప్రమీల, ఇన్స్పెక్టర్ పిసిఆర్.
2. కె. నర్సింహులు గౌడ్,ఎఎస్ఐ, బషీరాబాద్.
3. ఎం.ఆనంద్ కుమార్,ఎఎస్ఐ, తాండూర్ టౌన్ పిఎస్.
4. ఎండడి.ఖాజా ఖాన్,హెచ్‌స్,బొంరాస్‌పేట్ పిఎస్.
5. సి. సత్యాశీల రెడ్డి, ఎఎస్ఐ, కులకచర్ల పిఎస్.
6. టి. నర్సింహులు,ఎఆర్ ఎస్ఐ , డిఎఆర్.
7. వై. మురళీధర్,ఎఎస్ఐ,ధారూర్ పిఎస్.
8. జి.రమేష్, పెద్దేముల్ పిఎస్.
9. జి.అనంతయ్య,హెచ్‌సి,డిఎఆర్.
10. యు. పవన్ కుమార్,హె చ్‌సి, కరణ్ కోట్ పిఎస్.
11. మోర కేశవులు,హెచ్‌సి,ఐటిసిటి.
12. బి. వేణుగోపాల్, పిసి, వికారాబాద్.

**▸ అతి ఉత్కృష్ట సేవాపథకం సాధించినవారు....**

1. రెడ్యానాయక్,హెచ్‌సి,ధారూర్ పిఎస్.

**▸ ఉత్కృష్ట సేవ పథకం సాధించిన వారు...**

1. జి.కృష్ణ,పిసి, చన్గోముల్ పిఎస్.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 02)ః మండల కేంద్రంలోని వివిధ కార్యాలయల తో పాటు గ్రామలలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శంకర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని,స్వరాష్ట్ర పోరాటములో అమరవీరుల త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం ఉత్సవాలు ఘనంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలని ర్వహించారు, సందర్భంగా చిత్రపటాలకు పులమాలలు సమర్పించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్ర పోరాటంలో అమరవీరుల త్యాగాలు మరువలేవని, ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగుపెడు ఉత్సాహపూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా గ్రామ కమిటీ అధ్యక్షులు నాగయ్య ఉపాధ్యక్షులు మోహిజ్, గోనెగరి శ్రీనివాస్ (చిన్న), కార్యదర్శి హైమద్,సహాయ కార్యదర్శి గొల్ల చందు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించిన నాయకులు

## విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందజేత



విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 2): కొడంగల్ పట్టణం లోని వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి చేతుల మీదుగా శిక్షణ కేంద్రం నిర్వాహకుడు వీ.భీమరాజు సర్టిఫికేట్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమా జంలో కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు కంప్యూటర్ విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతకు ముందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## దోమ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 02)ః కొన్ని రోజుల క్రితం గాల్ బ్లాడర్ స్టోన్‌తో బాధపడుతూ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతి కుమార్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ఉన్నారు.

# వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్(జూన్ 02): తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఆర్డీవో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆర్డీవో సూరజ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సీఐ ఎండి మక్బుల్ జానీ, ఎస్ఐలు



## ★జాతీయ పతాకావిష్కరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు

శ్రావణ్,సైదులు, డిటీ రాజు, తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ కె.గోపాల్,జాతీయ జెండా ఆవిష్కరించారు.నయాబ్ తహసీల్దార్ తాజుద్దీన్, ఆర్ఐ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ సురేందర్,సిబ్బంది పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు జెండావిష్కరణ చేశారు.ఎంపీడీవో సరిత, వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజమ్మ, ఏపీఎం కవిత, కోఆప్షన్ సభ్యులు సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.పీఏసీఎస్ సొసైటి ఆధ్వర్యంలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి,సీఈవో యాదగిరెడ్డి ఏసీఈవో రాములు,డైరెక్టర్‌లు పాండురంగారెడ్డి,ఆనంద్, పర్వతాలు, అంజమ్మ,యశోద, నాయకులు దేశం కృష్ణారెడ్డి, దర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాన్ని ఆవిష్కరించారు.








## జల్ పల్లి కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 02):జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, కమిషనర్ వాణి రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపల్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, పందెం కొండల్ యాదవ్, శంషుద్దీన్, మున్సిపల్ మేనేజర్ సుదర్శన్,మున్సిపల్ అధికారులు రతన్,శ్రీనివాస్, చందు,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,సిరాజ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలి పొదుపు సంఘం వార్షికోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ )జూన్ 02):శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం 19వ వార్షికోత్సవాలు ఆదివారం శ్రీరామ కాలనీలో ఘనంగా జరిగాయి.బాలాపూర్ మండల్ జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం భవనంలో ఉదయం 9:30 గంటలకు పద్మశాలి పొదుపు సంఘం పాలక మండలి సభ్యులు శ్రీ భక్త మార్కండేయ స్వామికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి, సంఘ ఉద్దేశ్యము గురించి సంఘ సభ్యులకు వివరించారు.సంఘంలో అప్పులు,వడ్డీలు,ఆలస్య రుసుము,సంఘ బీమా పథకము,కళ్యాణ జ్యోతి నిధి, విపత్ సహాయ నిధి,పెన్షన్ డిపాజిట్లు, పెన్షన్ నిధి,భవన నిధి,మరణ ఉచిత సహాయము లాంటి పథకాల ద్వారా సంఘ సభ్యులకు అందే ప్రయోజనాల గురించి వివరించారు.ఈ సందర్భంగా సంఘం నిర్వాహణలో సహకారం అందిస్తున్న సంఘ సభ్యులకు,శ్రేయోభిలాషులకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో పాలక మండలి అధ్యక్షులు మసున రవికుమార్,ఉపాధ్యక్షులు కొంపల్లి తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వగ్గు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బీమనపల్లి వెంకటేష్, కోశాధికారి కె శ్రీకాంత్, సహాయ కార్యదర్శి పల్లాటి సంగీత,కోశాధికారి గుద్దేటి బిక్షపతి,పాలక వర్గ సభ్యులు పున్న విష్ణు, గద్దె ఆంజనేయులు, పాలాది శ్రీనివాస్, నామని కృష్ణ, పుప్పాల శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముడిమ్యాల సొసైటిలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 02) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిపారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులను స్మరించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎంతో మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ అభివృద్ధికి తెలంగాణ ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో అగ్రస్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజానీకానికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి ఆదుకుంటుంది. దుడ్డు ప్రణయ్



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 02)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద నివాలు అర్పించిన ఎన్ ఎస్ యు ఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. ఎంతోమంది బలిదానాలు చేసుకుంటున్నారని వారి బలిదానాలు వృధా పోకూడదని సంకల్పంతో నాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు ఉదయ్, బాబ్జీ, అరవింద్,పొన్న సాయి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్రావతరణ ఉత్సవాలు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 02) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంషాబాద్ మున్సిపల్ అబూత్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జాతీయ జండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిశేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పాడి పరిశ్రమ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతు తెలంగాణ ప్రజలు కన్న కలల సాకారానికి అన్ని వర్గాల అభివృద్ధి కోసం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుంది అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీసేల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మీశ్రీకాంత్ యాదవ్, తాజ్‌బాబా, శ్రీకాంత్ యాదవ్, అమృతారెడ్డి, డీసీసీ కార్యదర్శులు కృష్ణయ్య, సులోచన, పరమేశ్, శంషుద్దీన్, యాదయ్య, భీమంవావ్, నర్సింగ్, శ్రీధర్ యాదవ్, నజీరుద్దీన్, భాస్కర్‌రెడ్డి, అక్రంఖాన్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## సోనియమ్మ చలవతోనే తెలంగాణ సాకారం గడ్డం శేకర్ యాదవ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 02) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలో భాగంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిశేకం చేశారు. ఈ సందర్భంగా గడ్డం శేకర్ యాదవ్ మాట్లాడుతు... తెలంగాణ తల్లి సోనియా గాంధీ చలువతోనే నేడు తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది. ఎన్నో పోరాటాల కల సాకారమైంది. ఇప్పుడు తెలంగాణ ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ముఖక్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాదామని ఆయన ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వగూడ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, బంగారు కుమార్, రవి యాదవ్, లింగమయ్య, మల్లేశ్ యాదవ్, రఘు బిర్లా, క్రిష్ణ, ప్రభాకర్, మహేష్, దేవేందర్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్రావీర్భావ దినోత్సవ వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామపంచాయతిలలో ఆదివారం తెలంగాణ రాష్ట్రావీర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉధ్యమకారులు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఎదుట ఎంపిపి గౌరవరం పద్మారెడ్డితో పాటు మండలంలోని గ్రామపంచాయతిల ఎదుట ఎంపిటిసి సభ్యులు, తాజా మాజీ సర్పంచ్‌లు, మాజీ పాలకవర్గసభ్యులు, స్థానికులతో కలిసి ఆయా గ్రామపంచాయతిల ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణగావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తెలంగాణ ఉధ్యమకారులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 02): తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం ఏర్పడి పదేళ్లవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో దశాబ్ది ఉత్సవలకు తాండూరు నుండి పెద్ద ఎత్తున తరలిన తెలంగాణ ఉద్యమకారులు సంబురలో పాల్గొన్నారు,ముందుగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,జిల్లా అధికారుల ఆధ్వర్యంలో పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి ఉత్సవాలకు తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,అమరుల త్యాగ ఫలంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం పురోగతితో అమరవీరుల త్యాగాలకు అసలైన నివాళి దక్కుతుందన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఇందిరా చౌక్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో అమరుల స్తూపం వద్ద అమరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి హన్మంత్ రావు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సత్యనారాయణ రెడ్డి,తెలంగాణ జన సమితి తాండూర్ నియోజకవర్గం ఇన్చార్జ్ మున్సిపల్ ఫోర్ లీడర్ సోమశేఖర్,విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ విజయ్ కుమార్,యాలాల్ మండల్ మాజీ ఎంపీపీ కరుణం పురుషోత్తంరావు, సీనియర్ పాత్రికేయులు లింగేష్ తెలంగాణ ఉద్యమకారులు సంజయ్ గౌడ్,జిలాని,ప్రకాష్ గౌడ్, దత్తాత్రేయ భాను ప్రసాద్,కళాకారుడు కేశవులు,సయ్యద్ మోజ్ నరసింహులు,శ్రీధర్ గౌడ్,మలేషం, పర్యాద రామకృష్ణ,సయ్యద్ ముజీబ్,,ఆర్టీసీ మోదిన్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు



సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 02): ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి తన సమీప అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి కాంగ్రెస్ పై 111 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నరు వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి జడ్పీటీసీ కోట్ల మహిపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోబాలు పెట్టిన కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడం జరిగింది అన్నారు. సీఎం సొంత జిల్లాలోనే మళ్లీ గులాబీ జెండా ఎగిరిందన్నారు. మళ్లీ ఒకసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని ప్రజలకు హనివిగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో బొంద పెట్టడం ఖాయమని అన్నారు. 6 గ్యారంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరు అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని మళ్లీ ప్రజలు తెలంగాణకు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కెసిఆర్ కు పట్నం నరేందర్ రెడ్డికీ ఉమ్మడి మహబూబ్నగర్ ప్రజలు గిఫ్ట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శిరీష రమేష్, కొడువటి శంకర్, తోక ఆశప్ప, మల్క రాజ్, దౌల్తాబాద్ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోష్ కుమార్, వెంకటేష్, దస్తప్ప, బాలరాజ్, కిష్టప్ప, మంత శీను తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఘనంగా రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు

- హాజరైన బోడుప్పల్ నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, **19** డివిజన్ ఇంచార్జ్ బొమ్మక్ విశ్వనాథ్



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 02): బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 19వ డివిజన్ లో బీఅర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి,నగర పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి లు పాల్గోని జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడిందని,కోట్లాది మందిని ఏక తాటి పైకి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగిందని అన్నారు.ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో సబ్బండ వర్గాలు పాల్గొని స్వరాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులకు పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిసాల కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్,నాయకులు తిరుపతి యాదవ్,తాల్కశత్రజ్ఞ,సాయి కిరణ్,స్రవంతి,రాధ,యూత్ నాయకులు పులకండ్ల కీర్తన్ రెడ్డి, ఉప్పరి విజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోచారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## – జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 02) : పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆదివారం త్రివర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ నేడు ఎంతో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ఈ మేరకు వీరులకు, ఉద్యమకారులకు, ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, బాలగోని వెంకటేష్ గౌడ్, అబ్బవతిని సరిత, నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతిని నర్సింహా, భైర ఐలయ్య, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

## తహసిల్దార్ ఆర్. మనోహర్ చక్రవర్తి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 02): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబరంగా దశాబ్ది పండుగ తెలంగాణ ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా రాష్ట్ర ఏర్పడి పదేళ్ల అవుతున్న నేపథ్యంలో మోమిన్ పేట్ లో దశాబ్దిస్ పండుగను సంబరంగా జరుపుకున్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో ఉద్యమాలు అమరుల త్యాగ పలంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ వసంత వెంకట్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయావరణలో ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 02): మేకవనంపల్లీ సహకార సంఘు కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించామని మేకవనంపల్లి పిఏసిహెచ్ చైర్మన్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ పట్లోల్ల అంజి రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మేకవనంపల్లీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా సొసైటి చైర్మన్ పి.అంజిరెడ్డి మాట్లాడుతూ సంఘు రైతులందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు శుభాక్షాంకలు తెలిపారు. ఎందరో మాహనుబావుల త్యాగ పలితం అని, ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చుస్తూందని మనం బంగారు తెలంగాణా కోసం కృషిచేయాలని పిలుపు నిచ్చారు. మన తెలంగాణ రాష్ట్రం ఈ పది సంవత్సరాల కాలంలో ఎంతో అబివృద్ధి చెందినది తెలిపారు. రైతులకు మంచి పంటలు పండాలని, రైతు రాజ్యం రావలాని ఆక్షాంకించారు. ఈ కార్యక్రమం లోఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి సొసైటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి వినయ్ కుమార్, డైరెక్టర్ టేకులపల్లి రాజు,బోయిని శేకర్, సొం రెడ్డి, లంబాడీ బాన్య,పోచమ్మ, సువర్ణ, సుదర్శన్ రెడ్డి, బగయ్య, గోపాలరెడ్డి, మల్లయ్య, పార్వతమ్మ తదితర రైతులు, సంఘం సీఈఓ బాలకృష్ణ స్టాఫ్ అసిస్టెంట్ జహంగీర్, యాదయ్య,కృష్ణపాల్గోన్నారు.

### తెలంగాణా ఇచ్చిన

# సోనీయాగాంధీ రుణం తీర్చుకోవాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవిందర్, కృష్ణారెడ్డి



మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్02)

తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనీయాగాంధీ రుణాన్నితీర్చాల్సిన సమయం వచ్చిందనీ,తెలంగానా లోని ప్రతి పౌరుడు సోనీయాగాంధీకి ధన్యవాదాలు చెప్పాలనీ మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యు.రవిందర్,బ్లాక్ కాంగ్రెస్–2 అధ్యక్షుడు కృష్ణారెడ్డీలు పేర్కోన్నారు.తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్పవం సందర్భంగా ండల కేంధ్రంలో సోనీయాగాంధీ చిత్ర పటానికి మండల కాంగ్రెస్ నాయకలు పాల బిషేకాన్ని చేశారు. ఆఃధ్రపాంతంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చవి చూసుదనీ తెలిసి కూడా ప్రత్యేకతెలంగానా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనీయాగాంధీని తెలంగాణా లోని ప్రతిపౌరుడు మరిచి పోకూడదనీ వారు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుప్రవీన్‌రెడ్డి,రాచన్న,డి. మధూకర్‌రెడ్డి, టి.సురేశ్.సలీంచ, లక్ష్మీ,సురేశ్,తదితరులు పాల్గోన్నారు.

# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

## ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా



కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 02)ః పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం హోలీ మేరీ కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలైన మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి,ఉప్పల్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను,పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా, రిటర్నింగ్ అధికారి గౌతం పోట్రూ, ,అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పూర్తి అయిన ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన చోట్ల పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.ప్రతి కౌంటింగ్ సెంటర్లో సి సి కెమెరా,బారి కేడింగ్, కరెంటు ఇంటర్నెట్, మౌలిక వసతులు పూర్తి అయినట్లు వెల్లడించారు. అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలకు తావు లేకుండా పక్కాగా నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- వ్యాపారులు రైతులను మోసం చేస్తే సహించేది లేదు
- రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జూన్02)ఃజిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని,రైతులను మోసం చేస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.జిల్లాలో 2 లక్షల 43 వేల ఎకరాలలో పత్తి పంట సాగు అయ్యే అవకాశముందని,జిల్లాలో 540 ఫర్టిలైజర్ షాపులు ఉన్నాయని, అన్ని షాపులలో స్టాక్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.5లక్షల 42 వేల సీడు ప్యాకెట్ లు అవసరముందని, 3 లక్షల 12 వేల సీడు విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, ఎ కంపెనీ విత్తనాలైన వాడవచ్చని, ఎరువులు, విత్తనాలకు ఎలాంటి కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.ఇంకాను ఎక్కువ విత్తనాలు అందుబాటులో ఉంచడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు, విత్తనాల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సమచారమివ్వాలని, వ్యవసాయాధికారులను సంప్రదించాలని కోరారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పి డి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి, నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల విక్రయాలు చేయరాదని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పండుగ

- సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం
- తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్
- బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 02): సోనియాగాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సాహాలు పండుగగా జరుపుకున్నారు. మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తోపాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. అనంతరం మేయర్ పారిజాతా రెడ్డి బడంగ్పేట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో పాల్గొని ఆమె మాట్లాడారు... సోనియాగాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యం అయ్యిందని అన్నారు. తెలంగాణ ప్రజలందరూ వాడ వాడ మూడు రంగుల జెండా ఆవిష్కరణ పండుగ జరుపుకుంటున్నప్ప వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిరుపేదలకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బాలింగని జంగయ్య, సుబాన్ యాదవ్, అమృత నాయుడు, గట్టు బాలకృష్ణ, బొర్ర జగన్ రెడ్డి, చప్పిడి సంతోష్ రెడ్డి, కుంచె నాగేందర్ గౌడ్, తిరుమల రెడ్డి, విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, కుమార్, జంగయ్య, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి (బాబు), సుధాకర్, నవారు మల్లారెడ్డి, రజినీకాంత్, సురేష్, మహేందర్, గుడ్ల శ్రీనివాస్, నీరుడు శ్రీరాములు, ఎక్కే శ్రీనివాస్, గండికోట యాదయ్య, క్యాయగరి శ్రీధర్, బంగారి అశోక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# లైబ్రేరీలో జాతీయ జెండా ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జూన్02)ః జిల్లా గ్రంథాలయంలో తెలంగా ణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, తదితరులున్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన ఘనత బిఆర్ఎస్‌ది

## – యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు దళపతిగౌడ్



బొడ్డు శంకర్‌ను సత్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దళపతిగౌడ్

మాడ్గుల, మేజర్న్యూస్ (జూన్ 02) : ప్రత్యేక రాష్ట్ర సాధనకొరకు వందలాది మంది యువకులు, విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకుంటుంటే చలించిన అప్పటి యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించిందని యువజన కాంగ్రెస్ మాడ్గుల మండలాధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం స్వరాష్ట్ర సాధనకొరకు సమైఖ్యవాద పాలకుల అణిచివేతలు, అగచాట్లకు ఎదుర్కొన్న తెలంగాణ ఉద్యమకారులను పదేండ్ల పాలనలో ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గౌరవించి సత్కరిస్తున్న తరుణంలో ఆదివారం మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బొడ్డు శంకర్‌ను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరాటస్ఫూర్తి, అమరవీరుల త్యాగఫలమే నేటి పత్యేక రాష్ట్ర ఆవీర్భావానికి మూలమన్నారు. స్వరాష్ట్ర సాధనలో తెలంగాణ తొలి, మలిదశల ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలు మరువలేనివని దళపతిగౌడ్ కొనియాడారు. తమ గ్రామానికి చెందిన ఉద్యమకారున్ని సన్మానించుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల వెంకటేష్ (ధర్మ), యువజన కాంగ్రెస్ నాయకులు బద్ది సైదులు, శేఖర్, ప్రవీణ్, జగదీష్, నరేష్, కొండల్ తదతరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

## పీఏసీఎస్ చైర్మన్ దేవశెట్టి చంద్రశేఖర్



సహకార సంఘం గోదాములో ఎరువులు

కందుకూరు, మేజర్న్యూస్ ( జూన్ 02): వానాకాలం పంటలకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నట్లు పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం గోదాములో ఎరువులు రావడంతో చైర్మన్ పత్రిక ప్రకటనలో తెలిపారు. కందుకూరు,రాచులూర్,గుమ్మడవెల్లి గోదాములో డీఏపీ, యూరీయా, 20-20 కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని అవసరమున్న రైతులు సహకార సంఘం గోదాములలో కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. డీఏపీ బస్తా ధర రూ. 1350/, 20-20 కాంప్లెక్స్ బస్తా రూ.1200/, యూరియా రూ.267/- రూపాయలకు విక్రయించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు సాధ పాండు రంగారెడ్డి, పొట్టి ఆనంద్, నాయకులు సురసాని సురేందర్‌రెడ్డి, గంగాపురం లక్ష్మీనర్సింహరెడ్డి, దేశం కృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలన

- తెలంగాణ సమాజ ప్రగతి, సంక్షేమమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన
- తెలంగాణను దేశానికే దిక్సూచిగా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
- దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పీర్జాదిగూడలోని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 02)ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని సాయి సురక్ష వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, స్వరాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే దిక్సూచిగా తెలంగాణను నిలిపిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎంతో మంది త్యాగాలకోర్చి సాధించుకున్న తెలంగాణలో సమాజ ప్రగతి, సంక్షేమమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన నిజమైన ప్రజా సంక్షేమ పాలన స్ఫూర్తితో పదేండ్ల పాటు ప్రజల భాగస్వామంతో సాధించిన ప్రగతిని ప్రజాసంక్షేమాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చర్యలు చేపట్టాలని టిఆర్ఎస్ శ్రేణులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, మల్లం వెంకట్ గౌడ్,వరికల శ్రీనివాస్, చిర్ర సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



ధారూర్ మేజర్ న్యూస్ (జూన్ 02)ః తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం ఏర్పడి పదేళ్లవుతున్న నేపథ్యంలో మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పండగను సంబురంగా జరుపుకున్నారు. ఆదివారం తాహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ సాహిదా బేగం, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో నర్సింలు కార్యాలయాలలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి కోస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి, హాజరయ్యారు. ముందుగా తెలంగాణ తల్లి,తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు మాలలు వేశారు. జాతీయ గీతం ఆలాపిస్తూ నేతలు, అధికారులు వందనం సమర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు, అమరుల త్యాగఫలంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పురోగతితో అమరవీరుల త్యాగాలకు అసలైన నివాళి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్,లచ్చయ్య, శ్రీనివాసులు శశిధర్ రెడ్డి, ఎంపీఓ షఫివుల్లా ఖాన్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి అశోక్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు బుజ్జయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- త్యాగధనుల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భావం
- జాతీయ జెండాని ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్
- పాల్గొన్న కమిషనర్ త్రిలేశ్వర్ రావు

మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 02తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కమిషనర్ త్రిలేశ్వరరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితంగానే తెలంగాణ సిద్ధించిందని, నేడు దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. తెలంగాణ అమరవీరులను మరోసారి గుర్తు చేసుకుని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాశం శశిరేఖ బుచ్చి యాదవ్, కార్పొరేటర్ సుభాష్ నాయక్,యాసారం మహేశ్వరి మహేష్ కోఆప్షన్ సభ్యులు రాందాస్ గౌడ్, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు. కార్యకర్తలు మహిళలు మున్సిపల్ సిబ్బంది తదుపరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దోమ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ అనసూయమ్మ.

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 02)ః దోమ మండల కేంద్రంలోని తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం ముందు కార్యాలయం ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరేలా గ్రామ స్థాయి నుంచి ప్రభుత్వ యంత్రాంగం దాంక పని చేయాల్సిన అవసరం ఎంతో ఉందని తాసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్ బాబు, పలువురు అధికారులు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం దోమ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులు అధికారులు ముఖ్య అతిథిలుగా పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్లలో సాధించిన అభివృద్ధి నీ కొనసాగిస్తూనే మరిన్ని పతకాలు ప్రజల దరికి చేరేలా ప్రభుత్వ పెద్దలు కృషిచేయాలని పలువు రు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, ఎంపీటీసీలు రాములు నాయక్,ఏవో ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ,జిల్లా గ్రంథాల డైరెక్టర్ యాదయ్య గౌడ్, యాదవ రెడ్డి, జాకెట్ వెంకటయ్య , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి, మాలి శివ కుమార్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,చక్రధర్ రెడ్డి,కవిత శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాకొండ వెంకటయ్య, మొగులయ్య గౌడ్, మేకల బాబయ్య, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు, మహిళా సంఘ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



దోమ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు జెండా ఎగరవేస్తున్న తహసిల్దార్ పురుషోత్తం

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 02)ఃకుల్కచర్ల మండల వ్యాప్తంగా ఆది వారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాల యాల్లో సంబంధిత అధికారులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు అధికా రులు, రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను మరువలేము



పోలీస్ స్టేషన్లో జెండాను ఎగరవేస్తున్న ఎస్ఐ స్రవంతి.

కోటపల్లి, మేజర్‌న్యూస్( జూన్ 02): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరుల త్యాగఫలం మరువలేమని కోటపల్లి ఎస్సై స్రవంతి అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో జెండాను ఎగరవేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆశాజ్యోతి జెండాను ఎగరవేయగా.. బస్టాండ్ వద్ద ఆయా పార్టీల నాయకులు జెండాను ఎగరవేశారు. ఆయా గ్రామాలలో పంచాయతీ ఆవరణలో స్థానికులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంజయ్య, మాజీ మత్స్యశాఖ చైర్మన్ బందయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య, మాజీ ఎంపిటిసి సమ్మయ్య, జబ్బర్,బిజెపి యువ నాయకులు ఎంపిటిసి బందయ్య,తలారి రాజు, తుమ్మలి రాజు, శివకుమార్, మోనాచారి,భాస్కర్, రవి, రావిరాల రవి,గాజుల అనిల్,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉత్తమ పోలీస్ సేవ పథకం పొందిన కుల్కచర్ల పోలీసులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 02)ఃతెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు సేవ పథకాలు అందించారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సత్యశీల రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఖాజాలకు ఉత్తమ పోలీస్ సేవ పథకం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్నారు. దీంతో కుల్కచర్ల మండల వ్యాప్తంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరింత సేవాభావంతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంటామని అన్నారు.



ఉత్తమ సేవ పథకాలు అందుకుంటున్న పోలీసులు.

## శంకర్పల్లిలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు





శంకర్పల్లి మేజర్ న్యూస్( జూన్ 2 ) మున్సిపల్ మరియు మండల కేంద్రాలలో రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెరయ్య గౌడ్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్లో సీఐ హబీబుల్లా ఖాన్, సొసైటీ కార్యాలయం వద్ద చైర్మన్ శశిధర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో అధికారి సురేష్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి రేవతి, పశు వైద్యశాలలో వైద్యాధికారి జయసుధ జాతీయ జెండా ఎగరవేశారు. శంకరపల్లి స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్, నాయకులు జనార్దన్ రెడ్డి, ఉదయ్ మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఎజాస్, శ్రీశ్, శ్రీధర్, చంద్రమౌళి, బొల్లారం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





మొయినాబాద్ మేజర్ న్యూస్ : మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీ కార్యాలయాలు వద్ద జాతీయ జెండాను ఎగురవేసి అధికారులు నాయకులు గౌరవ వందనం చేశారు తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ గౌతం కుమార్ పోలీస్ స్టేషన్ వద్ద సిఐ పవన్ కుమార్ రెడ్డి పి ఎస్సిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ చంద్ర రెడ్డి మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ఏపీఎం రవీందర్ వికలాంగుల సమాఖ్య కార్యాలయం దగ్గర నరసింహ చారి రైతు వేదిక వద్ద ఏఈఓ సునీల్ పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డి ఈ విజయ్ కుమార్ జాతీయ జెడ్డా నువ్వు ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు ఈ సందర్భంగా తాసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో వ్యాయాప్ ప్రయాసల మధ్యన ఎన్నో ప్రాణాల బలిదానాలు వల్ల ఏర్పడ్డాయి తెలంగాణ అని రంగాల అభివృద్ధి చెందుతుందని అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని అమరవీరులకు నివాళులర్పించారు అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ ల వద్ద స్పెషల్ ఆఫీసర్ జాతీయ జెండాను ఎగరవేస్సి గౌరవ వందనం చేశారు బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులు వేరువేరుగా మండల కూడలిలో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాలే శ్రీకాంత్ ఎంపీపీ నక్షత్రం ఎంపీడీవో సంధ్య ఎంపిటీసీలు మల్లేష్ అంజయ్య టిఆర్ఎస్ నాయకులు జవంత్ గణేష్ రెడ్డి రాజు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మల్లన్న బోనాలు



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 2) : మండలంలోని ముడిమ్యాల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న బోనాల వేడుక ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు చేసి ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. మల్లన్న బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు స్వరూప, మండల ఓబీసీసెల్ అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు మాధవరెడ్డి, సాయినాథ శ్రీశైలం, దర్శన్, కరుణాకర్రెడ్డి, శ్రీదర్రెడ్డి, గ్రామస్థులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## మెథడ్ చర్చ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



మొయినాబాద్ మేజర్ న్యూస్ :మెదదు చర్చ్ డిస్టిక్ సూపర్డెంట్ విజయ రావు ఆధ్వర్యంలో శ్రీ మేధా హాస్పిటల్ వారు ఉచిత మెడికల్ క్యాంపు మెథడ్ చర్చ్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంపు లో బీపీ షుగర్ క్రియాటిన్ హిమోగ్లోబిన్ లాంటి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు ఈ ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు తన ఆరోగ్యానికి టైం కేటాయించటం లేదని తద్వారా అనేక రోగాల బారిన పడి ప్రాణాల వరకు తెచ్చుకుంటున్నారని అన్నారు ప్రతి ఒక్కరూ రోజులో 24 గంటలు ఉంటే అందులో తన ఆరోగ్యానికి కనీసం ఒక గంట అయినా కేటాయించి శ్రద్ధగా యోగా లాంటి కార్యక్రమాలు చేసినట్లయితే రోగాల బారిన పడకుండా ఉంటారని అన్నారు మండల కేంద్రంలోని మేధా హాస్పిటల్ లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు చర్చ్ డి ఎస్ విజయరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండి తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఉద్దేశంతో చర్చి వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యం పట్ల డాక్టర్ సలహా మేరకు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు అన్నారు మనిషి పూర్వ కాలంలో ప్రకృతి నుంచి వచ్చే ఆహారాలు తింటూ ఆరోగ్యంగా ఉండేవారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సి హెచ్ స్కూల్ సూపర్డెంట సామెల్ సార్ టి ఆర్ఎస్ నాయకులు షాబాద్ ప్రవీణ్ పరమేష్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

– బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్యాదవ్



తలకొండపల్లి, మేజర్న్యూస్ (జూన్ 02): మరుగున పడిపోతున్న గ్రామీణ కళలను వెలికి తీసి ప్రదర్శిస్తున్న ప్రతి ఒక్క కళాకారులను ప్రోత్సహించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వీధి నాటకం ప్రదర్శించారు. అంతరించి పోతున్న కళలను ప్రోత్సహిస్తూ కళాకారులకు శ్రీనివాస్ యాదవ్ తన వంతు సహకారంగా 5వేల రూపాయలు విరాళంగా అందజేశారు. కళాకారులను ప్రోత్సహించి చేయూతని అందించిన శ్రీనివాస్ యాదవ్ ను ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ద్దుడ్డు మల్లేష్ కురుమ, యాదయ్య, శ్రీకాంత్, మల్లయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 02): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి మూడు రంగుల జెండా ఆవిష్కరించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ.... 2 జూన్ 2014న ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని ఈ ప్రాంతానికి పురాతన కాలంనాటి గొప్ప చరిత్ర ఉందని అన్నారు. దీనిని శాతవాహనులు కాకతీయులు చాళుక్యులు కుతుబ్ షాహిలు వంటి వివిధ రాజవంశాలు పరిపాలించాయని అన్నారు. 16వ శతాబ్దం ప్రారంభంలో ఈ ప్రాంతం మొఘులులచే ఆక్రమించబడిందని తరువాత ఇది హైదరాబాదు నిజామ్ ల ఆధీనంలోకి వచ్చిందని అన్నారు. 1960 దశకంలో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ఈ ప్రాంతంలోని తెలంగాణ మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. 2000వ దశకంలో ప్రారంభంలో ఉద్యమం ఊపందుకుందని, 2014లో తెలంగాణ ఏర్పాటుకు దారి తీసిందిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యానికి గురిచేసిందని చాలామంది ప్రజలు భావించడంతో చాలా సంవత్సరాలుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిందనిఅన్నారు. 2013లో భారత రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడానికి అంగీకరించిందని కొత్త రాష్ట్రం అధికారికంగా 2జూన్ 2014న ఏర్పడిందని దశాబ్దాల స్వరాష్ట్రకలను సహకారం చేసిన అమరవీరుల పోరాటాలు ఆత్మబలి దానాలకు ఆయువు పోసిన కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ఇచ్చారన్నారు.నాడు కాంగ్రెస్ మన ప్రభుత్వంలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా అన్ని రంగాల్లో మన తెలంగాణ మన అగ్ర ప్రధాన నిలిపిన వారికి మనస్ఫూర్తిగా అభినందనలు కోరుకుంటూ అని ముగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోఆక్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 02): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన ఆమరవీరుల త్యాగం ఈ తెలంగాణ రాష్ట్రం వారి త్యాగాన్ని స్మరిస్థూ వారికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులు విచ్చేసి మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పోరేటర్లు గౌరిశంకర్,జిల్లేల అరుణ ప్రభాకర్ రెడ్డి,రవి నాయక్,అక్కి మాధవి,గజ్జెల రామ్ చందర్,జ్యోతి కిశోర్,కో-ఆప్షన్ సభ్యులు పల్లే జంగయ్య గౌడ్, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ బి.చంద్రశేఖర్,మేనేజర్ యన్.వెంకట్ రెడ్డి,ఆర్.ఒ అంజన్ రెడ్డి,డి.ఈ.ఈ వెంకన్న,ఏ.ఈ.ఈ శ్రీనివాసులు,అకౌంటెంట్ సుహాసిని, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్,అటవీ శాఖ అధికారి సుధీర్ అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 02): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బడంగ్పేట్ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో అంగారంగా వైభవంగా ఉత్సాహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ కోసం 1200 మంది బలిదానం అయ్యారు. వారి త్యాగానికి ప్రణమిల్లుతూ వారి కుటుంబాలను ఆ భగవంతుడు చల్లగా కాపాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కెసిఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్ది పరిపాలన కొనసాగించిన భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని కొనియాడారు. జాతీయ జెండాను ఆవిష్కరించి నిరుపేదలకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు, యువకులు అభిమానులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సంగాయిపల్లిలో ధృవపత్రాల పంపిణీ

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 2): కొడంగల్ మండలంలోని సంగాయిపల్లి గ్రామంలో దివంగత శివమ్మ, అచ్చప్ప స్మారకార్థం ఏర్పాటు చేసిన గ్రంథాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు స్పోకెన్,జనరల్ ఇంగ్లీష్ కోర్సులు పూర్తి చేసిన వారికి ధృవపత్రాలు అందించనున్నట్లు నిర్వాహకులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు హన్మయ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి కొడంగల్ సీఐ ఎన్.శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ధృవపత్రాల పంపిణీ కార్యక్రమానికి విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## బోడుప్పల్‌లో విద్యుత్ అంతరాయం లేకుండా చుడాలి

● విద్యుత్ అధికారులకు పలుమార్లు వినతి ● కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారు ● బోడుప్పల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కిర్ హరినాథ్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 02)ః బోడుప్పల్ కార్పొరేషన్ 7వ డివిజన్ లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని బోడుప్పల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కిర్ హరినాథ్ రెడ్డి అన్నారు. బోడుప్పల్లోని పలు కాలనీలో గత కొద్ది కాలంగా రాత్రి పగలు అనే తేడా లేకుండా విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంవటం పై స్థానిక విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన ,తగు చర్యలు తీసుకోకపోగా,ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో, కాంగ్రెస్ ప్రభుత్వం పై కొంతమంది కావాలనే బురద జల్లుతున్నారని అయన అన్నారు.ప్రజలు విద్యుత్ బిల్లులు సకాలంలో చేల్లిస్తున్న విద్యుత్ శాఖ నుండి సరైన విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీనిపై విద్యుత్ అధికారులు తక్షణం స్పందిస్తూ సరైన చర్యలు తీసుకొని ఓవర్ లోడ్ ఉన్నచోట లోడ్ బ్యాలెన్స్ ఏర్పాట్లు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను సైతం అమలు చేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

## అయోధ్యలో బహుమతులు పొందిన పరిగి అభినయ డ్యాన్స్ అకాడమి నృత్యకారులు



బహుమతులు అందుకున్న దృశ్యం.

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 02)ః అయోధ్యలో రామ సేతు వరల్డ్ ట్రావెల్స్ ఆర్గనైజర్ శ్రీకాంత్ గోచాదే ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన నృత్య పోటీలలో వికారాబాద్ జిల్లా పరిగి పట్టణానికి చెందిన అభినయ డాన్స్ అకాడమి నృత్యకారులు పాల్గొన్నారు చిన్నారుల నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయిముఖ్యంగా అభినయ డాన్స్ అకాడమి ట్రైనర్ వడ్ల కవిత (గురువు) చేసిన నృత్య ప్రదర్శనకు సీనియర్ క్లాసికల్ డాన్స్ విభాగంలో మొదటి బహుమతిని సాధించారు మైనర్ క్లాసికల్ గ్రూప్ డాన్స్ విభాగంలో పరిగి పట్టణానికి చెందిన చిన్నారులు సాయిపల్లవి, శ్రావణభార్గవి, లలితాశ్రీ, మోక్షరెడ్డి, శర్వాణీ గుప్త, అక్షర, హారతి, సాయి ప్రత్యూష, ఉమారాణీ, స్వస్తీ ఆరాధ్య, సమీక్ష రెడ్డి, అనూష, రిషిక మొదటి బహుమతిని గెలుచుకున్నారు. చిన్నారుల ప్రదర్శనకు పలువురు ప్రశంసలు తెలిపారు.

# విద్యుత్ షాక్ గురై గొర్రెలు మృతి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 02)ః విద్యుత్ శాఖ గురై రెండు గొర్రెలు మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. యజమాని పోమాల నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే మేత మెయుటకు వెళ్లిన గొర్రెలు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫారం కు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయని తెలిపారు. సుమారు వాటి విలువ 30 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నుండి తగిన ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నాడు.

# నేటి నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

● ఉదయం 9.30 నుంచి 12:30 వరకు
● పరీక్షలు రాయనున్న 5,106 మంది విద్యార్థులు
● 23 పరీక్ష కేంద్రాల ఏర్పాటు: డిఈఒ ఐ. విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 02)ః జిల్లాలో జూన్ 3 సోమవారం నుంచి పదోతరగతి సప్లిమెంటరీ పరిక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 5,106 మంది విద్యార్థులు హాజర్ కాబోతున్నారు. ఇందుకు గాను 23 పరిక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 23 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్స్ ను, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంభందించి హాల్ టికెట్లను కూడా ఇప్పటికే విడుదల చేశారు. జూన్ 13 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సౌకర్యార్థం అన్ని వసతులు ఏర్పాటు చేసినట్టుజిల్లా విద్యాశాఖాధికారిణి వియజ కుమారి పేర్కొన్నారు.

## దోమలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణ ప్రయోజనాలను కాపాడలన్న మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 02)ః తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరేలా గ్రామ స్థాయి నుంచి ప్రభుత్వ యంత్రాంగం ఇంకా పని చేయాల్సిన అవసరం ఎంతో ఉందని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం దోమ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్ర గ్రామపంచాయతీ లో జరిగిన ఉత్సవ కార్యక్రమం కు మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్యలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథులు గా పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్లలో సాధించిన అభివృద్ధి నీ కొనసాగిస్తూనే మరిన్ని పతకాలు ప్రజల దరికి చేరేలా ప్రభుత్వ పెద్దలు కృషిచేయాలని అన్నారు. ఎంతో మంది కృషి నేటి తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా గ్రంథాల డైరెక్టర్ యాదయ్య గౌడ్,సొసైటీ డైరెక్టర్ జకట్ వెంకటయ్య, మహమ్మద్ గౌస్, చక్రధర్ రెడ్డి, కృష్ణ,మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, భాగ్య, మాధవి, సుజాత,ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



యాలాల్ మేజర్ న్యూస్ (జూన్ 02)ః మండల పరిధిలోని తిమ్మాయిపల్లి, జక్కెపల్లి గ్రామాలలో బీరప్ప జాతర ఉత్సవాల్లో తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, మైపాల్ యాదవ్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్, అక్బర్ బాబాగ్రామల భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 02)ః మండలం లోని ఎంపిడివో కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ పంచాయతీలో స్కూల్ దగ్గరలో పోలీస్ స్టేషన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం జాతీయ పతాక జెండా ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయకుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపిపి బోడి వెంకటరెడ్డి, ఎస్ఐ శ్రీశైలం యాదవ్, ఎంపీఓ రవీందర్, పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాగవారం వాగులో కొట్టుకుపోయిన కారు

## ప్రాణాలతో బయటపడ్డ నలుగురు యువకులు



బంటారం మేజర్ న్యూస్ (జూన్ 2)ః వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం భారీ వర్షం పడడంతో అక్కడక్కడ వాగులు వంకలు పొంగిపొర్లాయి. భారీ వర్షం పడడంతో బంట్వారం మండల పరిధిలోని నాగవారం వాగు పొంగి పొర్లింది. నీటి ప్రవాహం గమనించని ఓ కారులో వెళ్తున్న ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళితే... పరిగి మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన యువకుడు పాండుతో పాటు అతని స్నేహితులతో కలిసి ఆదివారం నాగవరం తాండాకు బందువుల విందుకు వచ్చారు. అదే రోజు సాయంత్రం తిరుగు ప్రయాణంలో నాగవరం వాగు వచ్చింది. వాగును దాటడానికి ప్రయత్నం చేసిన వారికి పెను ప్రమాదం తప్పింది. వాగులో ప్రవహించే నీటి ప్రవాహం ఎక్కువ రావడంతో ఆ యువకులు (టిఎస్ 07 యుజి 6749) కారు వాగులో కొట్టుకుపోయింది. అందులో ఉన్న యువకులు వాగులో కొట్టుకుపోయిన కారులో నుండి చాకచక్యంగా నీటిలోకి దిగి వొడ్డుకు చేరుకున్నారు. దీంతో వారు పెను ప్రమాదం నుండి బయటపడినట్లు స్థానికులు తెలిపారు.



కారులో ఉన్న యువకులు వీరే

## గాలికి ప్రధాన రోడ్డుపై అడ్డంగా పడిపోయిన చెట్లు

● ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
● అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి



చెట్టు విరిగి రోడ్డు పై పడిన దృశ్యం

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 2)ః వికారాబాద్ జిల్లా కేంద్రం నుండి ధారూర్ వైపుగా బుగ్గ రామలింగేశ్వర మీదుగా వచ్చే క్రింది రోడ్డు అనంతగిరి అడవి ప్రాంతంలో ఓ చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఇదే కాకుండా చెరువు సమీపంలో ప్రధాన రోడ్డుపై అక్కడక్కడ కొన్ని చెట్లు రోడ్డుకు అడ్డంగా పడడంతో అటుగా వస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు తెలిపారు. ఇవే కాకుండా వారం రోజుల క్రితం రోడ్డుకు అడ్డంగా ఎబ్బానూర్ చెరువు సమీపంలో పడి ఉన్న అధికారులు మాత్రం దానిని తొలగించగా పోవడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణికుల సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రిస్టియన్ బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 02)ః మండల కేంద్రంలోని చర్చి నందు మధ్యాహ్న సమయంలో బాల్య వివాహం చేస్తున్నారన్న సమాచారం రావడంతో,పోలీసులు,చైల్డ్ లైన్ వారు సంయుక్తంగా కలిసి మండల కేంద్రంలోని చర్చి సమీపంలో కర్ణాటక ప్రాంతానికి చెందిన వాసులు బీదర్ జిల్లాలోని కంతానా గ్రామానికి చెందిన సురేష్,దేవీల చెంది కూతురు అయినటువంటి మైనర్ బాలికకు వారి కుటుంబీకులైన అబ్బాయికి వివాహం చేయాలని చర్చి వద్ద ఏర్పాట్లు చేస్తుండగా ఆ బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. మైనర్ బాలికను చైల్డ్ లైన్ వారికి అప్పగించినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# పిడుగుపాటుకు ఎద్దు మృతి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 02)ః పిడుగు పాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన వికారాబాద్‌మండల పరిధిలోని జైదు పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన బక్కి రాములు కాడెద్దు పొలం వద్ద చెట్టుకు కట్టేసి పని చేస్తున్నారు. అదే అదే సమయంలో భారీ ఎత్తున ఉరుములు మెరుపులతో కూడి వర్షంలో పిడుగు పడింది. చెట్టుకు కట్టేసిన ఎద్దుపై పిడుగు పడ్డంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెంది. ఎద్దు విలువ సుమారు 50 వేలపైగా ఉంటుందని తమని ప్రభుత్వ ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 02): యాచారంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్ష 2014 లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ఇప్పటికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ దశాబ్ది ఉత్సవాలు ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రజలకు అధికారులు. నేతలు శు భాకాంక్షలు తెలిపారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష్య తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి. ఎంపీ ఓ ఉమారాణి. సూపర్ టెంట్ శైలజ. తహసిల్దార్ అయ్యప్ప. ఏపీవో లింగయ్య. ఈసీ శివశంకర్ రెడ్డి. ఆర్ ఐ రామకృష్ణ. మురళి. సీనియర్ అసిస్టెంట్ సర్జిత్. తదితరులు పాల్గొన్నారు. .... చింతపట్ల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ రెడ్డి. కారోబార్ ఎన్ ఆర్ కృష్ణ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నంది వనపర్తి గ్రామ సమీపంలో బొల్లిగుట్ట తండా ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సల్వాల నరసింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు. విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. భరతమాత తల్లికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ. గోగి కార్ రమేష్. శ్రీనాథ్. పత్తి కృష్ణ. నారుమల్ల యాదయ్య. విషం శెట్టి సంతోష్ గుప్తా. పుప్పాల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు పాడి ఆవు మృతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 02): మండల పరిధిలోని చంద్ర ధన గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన ముసలి శేఖర్ చెందిన పాడి ఆవు పిడుగుపాటుతో మృతి చెందినది. దీని విలువ ఒక లక్ష రూపాయలు వరకు ఉంటుందని రైతు శేఖర్ తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు కోరారు.

## తలకొండపల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 02): మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రంగారెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్, స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఈఓ రాజు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో పలువురు నాయకులు మాట్లాడుతూతెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కృషి చేసిన ప్రతి ఒకరిని గుర్తు చేసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, తాసిల్దార్ రంగారెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, తాజా మాజీ సర్పంచ్ లలితజోత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్, ఎంపీటీసీలు హేమ రాజు, సోనీ, నాయకులు శ్రీశైలంగౌడ్, లక్ష్మీకాంత్ గౌడ్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో నయా జోష్

- సి.ఎం సొంత జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం
- ఎమ్మెల్సీగా గెలిచిన నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డికి కొత్తూర్‌లో బిఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం
- పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన నవీన్‌రెడ్డి








కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 02): మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై 111 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నెలకొంది. ఎమ్మెల్సీగా ఎన్నికై కొత్తూర్ మండల కేంద్రానికి చేరుకున్న నవీన్‌కుమార్ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణలు శుభాకాంక్షలు తెలిప ఘన స్వాగతం పలికారు. అనంతరం కొత్తూరు ప్రధాన కూడలిలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నవీన్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజల పార్టీ అని, కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ అభివృద్ధి పథ కాలు ప్రజల నర నరాల్లో జీర్ణించుకుపోయినట్లు తెలిపారు. పాలకుల వల్ల ఎంత మేలు జరుగుతుందన్నది ప్రజలు గుర్తించారని, అందుకే అధికార కాంగ్రెస్‌ను కాదని బిఆర్ఎస్‌ను గెలిపించినట్లు పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసేది కేవలం బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. తన గెలుపుకై కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్, బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, ఎంపిటిసి జంగగళ్ళ కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోవింద్ రెడ్డి, శివ చారి, బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగగళ్ళ శివకుమార్,నాయకులు సిటీ కేబుల్ వెంకటేష్, బండి శ్రావణ్, తుప్పర రవి, కృష్ణ, అనిల్, సాగర్, ఉదయ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 02): కడ్తాల్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యానాయక్ కాంగ్రెస్ నాయకులు భీక్య నాయక్, చేగూరి వెంకటేష్., కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, అశోక్, బాలరాజ్, రామకృష్ణ., హన్మనాయక్, మలేష్, లక్ష్మన్ నాయక్, లక్ష్మయ్య, జవహర్‌లాల్ నాయక్, హీరాసింగ్‌నాయక్, భాస్కర్ రెడ్డి, లక్పతి నాయక్, సత్యం, మల్లేష్ గౌడ్, జహంగీర్‌అలి, శంకర్ చెనయ్య, భాను, భరత్, శేఖర్‌గౌడ్, తులసి రామ్, భిక్షపతి,విష్ణువర్ధన్ తది తరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ కలను నిజం చేయడంలో తమ జీవితాన్నీ త్యజించిన అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలనీ, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ప్రగతి నగర్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ మూడు వానరాల ( త్రీ మంకీస్ ) కూడలి నందు తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టి. పి.సి.సి అధ్యక్షులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని తెలంగాణా అమర వీరుల జ్ఞాపక స్థూపం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు.

## చున్ను పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ మూసా పేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్నుపాషా ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జీ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణ గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పుడే నిజమైనా తెలంగాణ పండుగ అని అన్నారు.

# అమరుల త్యాగాలను సమరిస్తూ ఘన నివాళి అర్పించిన సబితా ఇంద్రారెడ్డి







బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 02): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్క రించుకుని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియో జకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మీర్పేట్ జిల్లెల గూడ లోని అసువులు బాసిన అమరవీరుల త్యాగం తెలంగాణ వారి త్యాగాన్ని స్మరిస్తూ వారికి ఘనంగా నివాళి అర్పించారు. అనం తరం బాలాపూర్ చౌర స్తాలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహ నీయుల విగ్రహాలకి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా ధీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, మీర్పేట్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, సిద్దాల పద్మ అంజయ్య, సిద్దాల బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూమేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శీను నాయక్, శ్రీనివాస్ గుప్తా, గోపి యాదవ్, బాలరాజ్, భారత్, యాదగిరి రెడ్డి, మహేంద్ర, బలరాం, ఉద్యమకారులు యాదగిరి సుదర్శన్, దయానంద్, బడంగ్పేట్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, నాయకులు లలిత జగన్, పంతంగి మాధవి, లతా శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 02): బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లార్డ్ సంస్థ పాఠశాలలో ఆవిర్భావ దశాబ్ది ఉత్సాహాలు పాఠశాల యజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం లార్డ్ సంస్థ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ....తెలంగాణ తొలి విడత ఉద్యమం నుండి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలు దానివల్ల సాధించినటువంటి విజయాలు ముల్కీ నిర్ణయాలు జెంటిల్మెంట్ అగ్రిమెంట్ ఇలాంటి వాటిని ఉపాధ్యాయులు వివరంగా విద్యార్థులకు చక్కగా బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమాల్లో జరిగిన పరిణామాలు తెలంగాణ ఆయుర్వేదించిన తర్వాత జరిగినటువంటి అభివృద్ధి కాలేశ్వరం ప్రాజెక్టు నుండి మిషన్ భగీరథ వరకు 24 గంటల విద్యుత్తు రైతులకు ఉచిత విద్యుత్తు రైతుబంధు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఈ సందర్భంగా చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి,రామిడి సంతోష్ రెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో తెలంగాణ ఎంతో వృద్ధి చెందింది ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



శంషాబాద్, మేజర్న్యూస్ (జూన్ 02) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది సందర్భంగా తెలంగాణ భవన్లో నిర్వహించిన ఉత్సవాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష మేరకు పోరాడి సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆద్వర్యంలో రాష్ట్రం ఎంతో పురోగతి సాదించింది. అందుకు గత పదేళ్లలో సాదించిన అభివృద్ధి ఫలాలే నిదర్శనమన్నారు. ప్రభూత్వాలు ఎవైనా ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తు వారి క్షేమం నోసమే పాలన వుండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో శంషాబాద్ బీఆర్ఎస్ టౌన్, మండల అధ్యక్షులు వెంకటేశ గౌడ్, చంద్రారెడ్డి, జడ్పీటీసీ తన్వీరాజు, ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, మహేందర్రెడ్డి, కొనమెల శ్రీనివాస్, హనుమంతు, ప్రసాద్, శ్రీకాంత్ గౌడ్, తదితర బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పీల్గొన్నారు.

## శాసనమండలి ఉపఎన్నికలో బిఆర్ఎస్ విజయంపై సంబురాలు



కడ్తాల్, మేజర్న్యూస్ (జూన్ 02): మహబూబ్నగర్ స్థానిక సంస్థల శాసనమండలి స్థానం ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి నగారకుంట నవీన్కుమార్రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల ఆదవారం కడ్తాల్ మండల కేంద్రంలో జడ్పిటిసి జర్పుల దశరథ్నాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపిటిసిలు పాత్లావత్ లచ్చిరామ్ నాయక్, గోపాల్ , ప్రియా రమేష్, మంజుల చంద్రమౌళి, సింగిల్విండో డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ సర్పంచులు హరిచంద్, తులసిరామ్, శ్వేతా భూనాథ్, కృష్ణయ్య, భారతమ్మ నర్సింహ్మగౌడ్, బిఆర్ఎస్ నాయకులు నర్సింహ్మ, వెంకటయ్య, రామచంద్రయ్య, లాయక్ అలీ, రమేష్, జమీర్, సురేష్ ,శ్రీను, పవన్, పాండు, శ్రీకాంత్, లక్ష్మణ్, ఇర్షాద్, మహేష్ ,అంజి, మల్లేష్, నరేష్ ,గణేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మునుముందు కాంగ్రెస్ సర్కారు చేయూతతో నగర సుస్థిరాభివృద్ధి

### కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 60 ఏళ్ల ప్రజల సుదీర్ఘ పోరాటం ఫలితంగా పదేళ్ల క్రితం సోనియాగాంధీ సహకారంతో తెలంగాణ స్వరాష్ట్రం కల నెరవేరిందని, మునుముందు కాంగ్రెస్ సర్కారు చేయూతతో నగర సుస్థిరాభివృద్ధి చెందుతుందని కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాచుపల్లి తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని పోతుగల్ గ్రామంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను గ్రామ ప్రత్యేక అధికారి పరమేశ్వర్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ నిర్వహించారు.ఆదివారం ఉదయం పోతుగల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ రాం మాట్లాడుతూ... తెలంగాణ రాష్టం ఇచ్చిన సోనియా గాంధీ ఆశయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని,తెలంగాణ ఉద్యమ కారుల జీవితాలను నాశానం చేశారని అన్నారు.రాష్టం అవిర్భవించనపుడు ధనిక రాష్టంగా ఉన్న తెలంగాణ నేడు అప్పుల రాష్టంగా మారడానికి కారణం కచ్చితంగా కేసీఆర్ అని,రాష్ట్ర సంపదఅంత కేసీఆర్ జేబులోకి వెళ్లిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు, మాజీ సర్పంచ్ రవీందర్,పిరంపల్లి యాదయ్య, శేఖర్ రెడ్డి,క్రిష్ణ రెడ్డి,గుట్టల క్రిష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోక్దళ్ ఆధ్వర్యంలో అమరులకు నివాళి

అంబర్పేట, మేజర్న్యూస్ః భారత జాతీయ లోక్దళ్ (ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళి అర్పించారు. హిమాయత్ నగర్లోని పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి, అమరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. అమరుల కుటుంబాలను అదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## త్యాగాల తెలంగాణ అందరిదీ : బిజెపి నేతల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఎందరో త్యాగాల కారణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కే. లక్ష్మణ్ అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసిన కారణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ ప్రముఖ పాత్రను పోషించిందని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్యామ్ సుందర్ గౌడ్, పూస రాజు, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్, వనం రమేష్, సూర్య ప్రకాష్ సింగ్, వినోద్ యాదవ్, రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, నాగరాజ్ తదితరులు పాల్గోన్నారు.

# కీసరలో వైభవంగా దశాబ్ది వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరణ, అమరులకు ఘన నివాళులు

కీసర,మేజర్ న్యూస్:
కీసర మండలంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ వేడుకలు వైభవంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మల్లారపు ఇందిర లక్ష్మినారాయణ, గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు త్రివర్ణ జాతీయ జండా ఆవిష్కరించారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు, యువకులు, ఉద్యమకారులు, కళాకారులు, జర్నలిస్టులు కీసర ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు నారాయణ శర్మ, వెంకట్ రెడ్డి, జూపల్లి వెంకటేష్, మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, కందాడి ప్రమీల, మండల పరిషత్తు సిబ్బంది, మహిళా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.



## సెట్విన్ ను అన్ని రంగాలలో బలో పేతం కోసం అండగా ఉంటాం

చార్మినార్, మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 90 వేల మంది సంఘటిత, అసంఘటిత రంగానికి చెందిన కార్మికుల పిల్లలకు నైపుణ్యత కలిగిన కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమీషనర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు సీఈఓ డాక్టర్ ఈ.గంగాధర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేదికలను ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాల్ రావు అధ్యక్షతన జరిగిన కార్యమంలో డాక్టర్ గంగాధర్ చేతుల మీదుగా వివిధ కోర్సులలో శిక్షణ పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతీ. యువకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. సెట్విన్, కార్మిక శాఖ సంయుక్తంగా విజయవంతమైన వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. నైపుణ్యత కోర్సులలో శిక్షణ పొందిన వారు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. సెట్విన్ మేనేజర్ మహమ్మద్ అబ్దుల్ మొయిజ్, సూపరింటెండెంట్ లు ప్రసాద్ రావు, రాధా కృష్ణ, కోఆర్డినేటర్ నవీన్ కుమార్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ తిని ఐదుగురికి అస్వస్థత

ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 02):మండి బిర్యాని తిని ఐదుగురికి తీవ్ర అస్వస్థతతకు గురైన సంఘటన ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ఎస్. సైదులు తెలిపిన వివరాల ప్రకారం..... సంగారెడ్డి జిల్లా, నర్సాపూర్కు చెందిన మద్యటి ఉషారాణి 9 మంది బంధువులతో కలిసి గతనెల 31న యాదాద్రీ-భువనగిరి జిల్లా, భువనగిరిలోని స్వర్ణగిరి దేవాలయంకు వెళ్ళారు. దర్శనం పూర్తి అయ్యాక రాత్రి 10 గంటలకు కారులో బయలుదేరారు. ఘట్కేసర్ పట్టణంలోకి రాగానే అరేబియన్ మండిలో బిర్యాని తినడానికి వచ్చారు. తొమ్మిది మందిలో ఉషారాణి, చందు, మహేష్, రేణుక, అశోక్, మౌనికలు మం డిలో బిర్యాని తిన్నారు. అనంతరం కారులో నర్సాపూర్కు వెళ్ళిన కొద్దిసేపటికి మండి బిర్యాని తిన్న ఆరుమందికి వాంతులు, విరేచనాలు రావడంతో చికిత్స నిమిత్తం సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. కల్తీ ఆహారం తీసుకోవడం వల్లే ఇలా జరిగిందని వైద్యులు సూచించినట్లు ఉషారాణి తండ్రి కోలోజు నర్సింహ్మాచారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కల్తీ ఆహారం విక్రయిస్తున్న ఆరేబియన్ మండి యజమానిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పేర్కొన్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

## అమర వీరులకు నివాళులు అర్పించిన.. కలెక్టర్ గౌతం పోట్రూ



కీసర,మేజర్ న్యూస్(జూన్, 02): రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరులకు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం ఆయన కీసర అమర వీరుల స్తూపం వద్దకు చేరుకుని అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.కలెక్టర్ గౌతం తో పాటు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,కీసర ఆర్డఓ ఉపేందర్ రెడ్డి, తహశీల్దార్ అశోక్ కుమార్, జిల్లా ట్రెస అధ్యక్షుడు సుధాకర్ అమరవీరులకు నివాళులర్పించారు.

## ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో.... ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 02):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘట్కేసర్ లో మున్సిపల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ జెండాను మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మచ్చేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లేష్, రవీందర్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చోరవతోనే తెలంగాణ రాష్ట్రం బండి రమేష్

▶▶ అమరుల త్యాగఫలితమే తెలంగాణ సతీష్ రెడ్డి ▶▶ శేరీ సతీష్ రెడ్డి, గాలి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :
ఏఐసిసి జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చోరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఆవిర్భవించిందని, ఆమె రుణం తీర్చుకోలేనిదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి రాజీవ్ గాంధీ సర్కిల్ , రమ్య గ్రౌండ్ , టెంపుల్ బస్ స్టాప్, బాలాజీ నగర్ గాంధీ విగ్రహం , బాలాజీ నగర్ విజయదుర్గ హొటల్ దగ్గర వారు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి, గాలి బాలాజీ మాట్లాడుతూ.. అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. సోనియా సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి, యువకుల బలిదానాలను ఆపడానికి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ యావత్ ఆమెకు రుణపడి ఉండాలన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని ఎల్లవేళలా గుర్తించుకుంటారని అన్నారు. అమరుల ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి రాష్ట్ర అభివృద్ధి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ పది సంవత్సరాలు ముగించుకొని 11 సంవత్సరంలో అడుగుపెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రాజపుత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సంధ్యమ్మ ,బండి సుధా, ప్రకాష్, యూత్ కాంగ్రెస్ సునీల్ యాదవ్, దళిత రత్న మేకల మైకల్ , పొడుగు అప్పారావు , ఫణీంద్ర , నితీష్ గౌడ్, నల్లికాంత్ ,లుంగీ రాజు, రాజేష్ గౌడ్, బచ్చు మళ్ళీ, పి ఆర్ నాయుడు, వనజ ,అరవింద, సుందరి, , బాబ్జి కుమార్, రేణుక పద్మజ ,రాజు ముదిరాజ్, పొన్నం సాయి గౌడ్, గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు, టైగర్ రాజేష్, వెంకటేశ్వరరావు, జహంగీర్ పాష, జితిన్, రాజు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



కీసర, మేజర్ న్యూస్(జూన్,02):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను నాగారంమున్సిపల్ కేంద్రంలో ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాధించుకొని 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాగారం మున్సిపల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు వేణు, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి, రవీందర్ రెడ్డి జంగారెడ్డి , వెంకటేశ్వరరావు,నాయకులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

## ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసిన కార్పొరేటర్ దంపతులు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. మేల్కోటి పార్క్ ,బగీఖాన, ముత్యాల భాగ్ బస్తీల్లో జరిగిన వేడుకలకు కార్పొరేటర్ దంపతులు జి మహాలక్ష్మి, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. త్యాగాల తెలంగాణ లో దశాబ్ద కాలంగా అట్టడుగు వర్గాల ఆశలు నెరవేరలేదని అన్నారు. తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యుల కు మాత్రమే న్యాయం జరిగిందని అన్నారు. నిండు అసెంబ్లీలో సోనియా గాంధీ చలవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న కేసీఆర్.. నేడు రాజకీయ అవసరాల కోసం సోనియాను బలిదేవతగా వర్ణించడం హాస్యాస్పదమని విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాల ఆశలను నెరవేర్చేందుకు కంకణభద్దుడై ఉంటాడని వెల్లడించారు. దశాబ్ద కాలంగా రాష్ట్ర గీతం లేకుండా బోసిపోయిన తెలంగాణ ప్రజానీకానికి ప్రజా కవి అంద శ్రీ రచించిన గీతాన్ని రాష్ట్ర గీతంగా ముఖ్యమంత్రి అంకితం చేసిన గొప్పదినం ఈరోజు అని అన్నారు. మేల్కోటి పార్కులో వాకర్స్ తో కలిసి జెండాను ఎగరవేశారు. అనంతరం గాంధీభవన్, పరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని త్యాగాల తెలంగాణ పట్ల తమ అంకిత భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో భరద్వాజ్, భూషణ్ రావు, జీవీ రెడ్డి, రవీందర్, విజయ్, రమేష్ యాదవ్, అభిషేక్ రెడ్డి, భూషణ్, సురేష్, వట్టికూటి రామారావు గౌడ్, సత్యం గౌడ్, పూర్ణచందర్, నదీమ్, జోసఫ్, రాంరెడ్డి ,రాజేందర్, కృష్ణ ,మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు